క్లుప్తంగా

పరామర్శ



ములుగు : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ను అతడి తల్లి మంగమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ఆదివారం పరామర్శించారు. తొలుత గోవింద్ నాయక్ నివాసానికి మంత్రి సత్యవతి చేరుకుని మంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోవింద్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట జెడ్పీ చైర్‌పర్సన్ బడె నాగజ్యోతి, బీఆర్ఎస్ నాయకులున్నారు.

పీఏ మృతదేహానికి ఎమ్మెల్యే సీతక్క నివాళి



ములుగు రూరల్: తన పర్సనల్ అసిస్టెంట్ (పీఏ)గా పని చేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొట్టెం వెంకటనారాయణ (జబ్బర్) మృతదేహానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జబ్బార్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, తదితరులున్నారు.

నివాళులర్పించిన రాంబాబు



కన్నాయిగూడెం: ములుగు మండలంలోని జగ్గన్నపేటకు చెందిన ఎమ్మెల్యే సీతక్క వ్యక్తిగత సహాయకుడు కొట్టెం వెంకటనారాయణ (జబ్బర్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో జబ్బర్ మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. సునార్కని సురేందర్, దుర్గరావు, బైరేష్ తదితరులు ఉన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

మంగపేట: జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఈనెల 09న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కేసులు పెండింగ్‌లో ఉన్న కక్షి దారులు సద్వినియోగించుకోవాలని ఎస్సై రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల సూచనల మేరకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లో కక్షి దారులు రాజీపడి క్రిమినల్, సివిల్ కేసులు, భూతగాదా కేసులు, మోటారు వెహికిల్ యాక్సిడెంట్, వివాహ కుటుంబ తగాదాలు, బ్యాంకుల చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్‌ఫండ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇన్సురెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, తదితర కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించ బడుతాయన్నారు. కక్షి దారులు ఎవరి ప్రోద్బలం లేకుండా రాజీపడి కేసులు పరిష్కరించుకోవాలకునే వారు పూర్తి సమాచారం పొందేందుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవచ్చన్నారు.

బియ్యం అందజేత



టేకుమట్ల: మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన చెందిన బొల్లికొండ రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను హెడ్ కానిస్టేబుల్ కొయ్యడ చంద్రశేఖర్‌గౌడ్ ఆదివారం పరామర్శించి 25కిలోల బియ్యాన్ని అందించారు. ఆయన వెంట నరేష్, కుమార్, పైడి, తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న తాటికృష్ణ

ఏటూరునాగారం: నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటికృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని 8వ వార్డులో బీజేపీ మండల అధ్యక్షుడు గండేపల్లి సత్యం సమక్షంలో పార్టీలో చేరిన వారికి తాటి కృష్ణ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిటమట దేవేందర్, గాడిచర్ల మహేష్ గాడిచర్ల నరేష్, చిటమట మహేందర్, అట్టెం మహేష్, అట్టెం ప్రదీప్, లోటపెటల ఆదినారాయణ, నిరటి విజేందర్, నిరటి మహేందర్, గాడిచర్ల పీరయ్య, అట్టెం హరీష్, నూనె రమేష్‌లతోపాటు సుమారు 70 మందికి చేరినట్లు తెలిపారు. ములుగులో బీజేపీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాగ్రామాన పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అల్లే జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గద్దల హరిబాబు, యువ మోర్చా మండల అధ్యక్షుడు వినుకొలు చక్రవర్తి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిటమట శ్రీను, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎలుక పెళ్లి, శ్రీను, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ వావిలాల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

కాటారం: మండలంలోని చింతకానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం మంథనిలోని రాజగృహలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నూతనంగా పార్టీ కండువా కప్పుకున్న వారు తెలిపారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో పూర్ణచందర్, వెంకన్న, మహేశ్, వెంకటేశ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలరాజు, ప్రశాంత్, బానయ్య, రాజమౌళి, తిరుపతి, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న ఎస్సై

వాజేడు: మండల పరిధిలోని పూసూరు గ్రామ సమీపంలో 163 నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఎస్సై వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని సోదాలు చేశారు. వాహనాల్లోని బ్యాగులను తనిఖీ చేశారు. ప్రయాణికుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఓట్లు, సీట్లు కాదు.. సమస్యలపై చర్చించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : ఓట్లు, సీట్లు కాదు.. ప్రజల పాట్లు, సమస్యలు చర్చించడమే లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులతో నిర్వహించిన ‘మీతో మీ రేవూరి’ ముఖాముఖి సదస్సులో రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఓట్లు, సీట్లు కాదు ప్రజలకు పాట్లు చర్చించడమే లక్ష్యమని, పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగా వ్యక్తిత్వంతో ఆలోచించాలన్నారు. సంక్షేమ పథకాల హామీలతో ప్రజలను మోసం చేసి బీఆర్ఎస్, నర్సంపేటను అభివృద్ధి చేశానన్న ధీమాతోనే ముందుకు వస్తున్నానన్నారు. తాను, దొంతి మాధవరెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి ముగ్గురిలో ఎవరు మెరుగు అనేది మీరే ఆలోచించాలన్నారు. 1994కు ముందు నర్సంపేట నియోజకవర్గం ఎలా ఉండేది.. ఆ తర్వాత ఎలా ఉంది అన్న అంశాలను బేరీజు వేసుకోవాలని సూచించారు. 2014 తర్వాత తన క్యాడర్ అంతా చెట్టు, పుట్టకొకరుగా చెదిరిపోయారని, వారంతా ఏకమై పోగు కావాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. ధన ప్రభావం ఎక్కువైన ఈరోజుల్లో ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోకపోతే ఎప్పటికి మోసపోతూనే ఉండాల్సి వస్తుందన్నారు.

వైభవంగా బోనాల పండుగ



పరకాల : బోనాలతో నృత్యం చేస్తున్న హిజ్రాలు



దామెర : మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పరకాల: శ్రావణమాసం సందర్భంగా పట్టణంలో బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయంగా భక్తులు(హిజ్రాలు) బోనాలు ఎత్తుకోగా, పోతురాజుల వేషధారణలతో ఊరేగింపు, నృత్యాలతో సందడి చేశారు. బస్టాండ్ కూడలి నుంచి ప్రారంభమైన బోనాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణతో పాటు వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు స్వాగతం పలికారు. అనంతరం పోచమ్మ దేవాలయం చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

దామెర : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోచమ్మబోనాల వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయరీతిన బో నాలు తయారుచేసి, శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య పోచమ్మ ఆలయాలకు భక్తులు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నూతన వస్త్రాలు, పసుపు, కుంకుమ, టెంకాయలు సమర్పించారు. అనంతరం మొ క్కులు చెల్లించుకున్నారు. ఒగ్లాపూర్‌లో సర్పంచ్ కేతిపల్లి సరో జన, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ దుబాసి శ్రీలతరాధాకృష్ణ, రెడ్డి సంఘం నాయకులు మన్నెం సాంబరెడ్డి, మ న్నెం ఇంద్రారెడ్డి, రమణారెడ్డి, వంచ రవీందర్ రెడ్డి, మన్నెం రవీందర్ రెడ్డి, గోగుల సమ్మిరెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఊరుగొండలో సర్పంచ్ గోగుల సత్యనారాయణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని అగ్రంపహాడ్‌కు చెందిన పలువురు బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే మండలకేంద్రానికి చెందిన వైఎస్సార్‌టీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జన్నారపు మహేష్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసగృహంలో ఆదివారం ఎమ్మెల్యే ధర్మారెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావడం సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిన్నా రామకృష్ణారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

పరామర్శ

పరకాల: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పరకాల పట్టణ 4వ వార్డు అధ్యక్షుడు దామ అనిల్‌ను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రమాదం గురించి అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్ గొర్రె రాజు, బీఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణ ఉన్నారు.

రోడ్డుపైనే వర్షపు నీరు!



రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



ఇంట్లోకి చేరిన వర్షపు నీరు

కన్నాయిగూడెం: మండల కేంద్రం గుర్రేవుల ప్రధాన రహదారిపై చినుకుపడితే వర్షపు నీరు నిలుస్తోంది. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపైనే కాకుండా సమీపంలో ఉన్న ఇళ్లలోకి వరదనీరు వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ ఉన్న పూడిక పనులు చేపట్టి నీరు నిల్వ లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



మొగుళ్లపల్లి: పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ



మల్హర్‌లో..

మల్హర్: అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మంథని ఆర్డీఓ హనుమానాయక్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపేన్ నిర్వహిస్తున్న కొయ్యూరు, వల్లెకుంట పోలింగ్ బూత్ కేంద్రాలను హనుమానయక్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతనంగా నమోదుకు వచ్చిన దరఖాస్తులను బీఎల్‌ఓలను అడిగి తెలుసకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు లేని అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తు స్వీకరించి ఓటు నమోదుయ్యేలా చూడాలన్నారు. మృతిచెందిన ఓటర్ల గుర్చి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుంచి డెత్ సర్టిఫికేట్ నిర్ధారణ చేసుకోని జాబితా నుంచి తొలగించాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తుది ఓటరు జాబితా ప్రచురణకు ముందు ఒక్కటికి రెండు సార్లు ఫొటోలు, పేర్లు, ఇతర వివరాలను బూత్ అధికారులు సరి చూసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకే జరగాలని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్‌ఐ సరిత, బీఎల్‌ఓలు ఉన్నారు.

మొగుళ్లపల్లి : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రమాదేవి ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట తహసీల్దార్ సునీత, ఆర్‌ఐ సురేందర్‌రెడ్డి ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీరభద్రవరం అటవీ ప్రాంతంలోని గుడుంబా స్థావలపై పోలీసులు దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వీరభద్రవరం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు రెండు వేల లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి ఉపయోగించే వస్తువులను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.



దాడుల్లో పాల్గొన్న పోలీసులు

బీజేపీతోనే సుపరిపాలన సాధ్యం

దామెర: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని అవకాశం ఇస్తే నిరూపించి చూపిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానిది ఆర్భాటం తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. దామెర మండలంగా ఏర్పడి ఏడు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ప్రభుత్వ భవనాలు నిర్మించలేదని విమర్శించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, నియోజకవర్గ కో-కన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, గంకిడి బుచ్చిరెడ్డి, ఎక్కలదేవి రమేష్, చంద్రకిరణ్, సండెసారి సంతోష్, రమణారెడ్డి, ఐలయ్య, సాంబరాజు, వేల్పుల సుధాకర్(వాజ్‌పేయి), శ్రీ కాంత్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌చందర్‌రెడ్డి

‘అమృతవాటిక’ నిర్మాణానికి మట్టి సేకరణ



రేగొండలో మట్టిని సేకరిస్తున్న నాయకులు



కన్నాయిగూడెం: గుర్రేవులలో మట్టి సేకరిస్తున్న నాయకులు

టేకుమట్ల(రేగొండ): దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ నిర్మించనున్న అమృత వాటికకు మట్టి సేకరణ కార్యక్రమాన్ని రేగొండ మండల కేంద్రంలో చేపట్టినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి తెలిపారు. ఆదివారం నా భూమి-నా దేశం అనే కార్యక్రమంలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం మట్టి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. అమృత వాటికకు మండలంలోని ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రధాని చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని కోరారు. జిల్లా కన్వీనర్ ముడుపు అశోక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిశీధర్‌రెడ్డి, నాయకులు పెండెల రాజు, బాబురావు, కొమ్మిడి తిరుపతిరెడ్డి, అప్పని చంద్రమౌళి, దాసరి అనిల్, బోడకుంట్ల అశోక్, పాలెబోయిన రాజు, బాణ్మ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: అమృత వాటిక నిర్మాణానికి కోసం మట్టి సేకరణ చేపట్టే కార్యక్రమం చాలా గొప్పదని జిల్లా బీజేపీ గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. మండలంలోని గుర్రేవుల నుంచి ఆదివారం మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా తాటి కృష్ణ మాట్లాడుతూ.. ఢిల్లీలో చేపట్టిన అమృత్ వాటిక నిర్మాణానికి ప్రతీ గ్రామం నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కావిరి సంతోష్, మండల మహిళ అధ్యక్షురాలు చిడెం సంగీత, ఆకుతోట దుర్గ ప్రసాద్, కోరుకొప్పుల దీపక్‌రాజు, శంకరయ్య, చందమహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేగులగూడెంలో వైద్యశిబిరం

కాటారం: మండలంలోని రేగులగూడెంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాలు, ఇతరాత్ర వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మాత్రలు పంపిణీ చేశారు. వర్షాకాలంలో సంక్రమించే సీజనల్ వ్యాధులు, దోమల నివారణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు మౌనిక, గీత, ఏఎన్ఎం సరోజన, ఆశాలు స్వరూప, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న వైద్యసిబ్బంది

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణరావు

భూపాలపల్లి: కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవిధంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పార్టీలోకి చేరారు. కాగా, వారికి గండ్ర సత్యనారాయణరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో కాశీంపల్లి గ్రామం నుండి ముత్యాల శ్యామ్ గౌడ్ (బీజేపి జిల్లా అధికార ప్రతినిధి),సూర మహిపాల్, కొడారి రాజు, సల్ల అనిల్, కోసరి రాజు, పులి సంతోష్, కోడారి తిరుపతి, పులి శ్రీనివాస్, దుర్గం మల్లయ్య, బోర్లకుంట సోమయ్య, కట్కోజుల నరేందర్, సల్ల భూమయ్య, పోనగంటి నరేష్, గొలుసుల శివ శంకర్, రేశవేని సమ్మయ్య ఉన్నారు.

మొట్లపల్లికి చెందిన పలువురు

మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామం నుంచి రాచపల్లి పవన్ కల్యాణ్, పురుషోత్తం సాగర్, అల్లకొండ క్రాంతి, అల్లకొండ విజయ్ కుమార్, పోతుగంటి శ్రీకాంత్, ఎడ్ల రామకృష్ణ, కుక్కమూడి అఖిల్, కాలస వంశీ, జిన్నే సందీప్, వడ్డేపల్లి దేవేందర్, అల్లకొండ సుమన్‌లతో పాటు సుమారు మరో 50 మంది పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలుపునకు యువత కృషి చేయాలన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లోకి చేరికలు ఉంటాయని తెలిపారు. పిప్పాల రాజేందర్, కొమురయ్య, బడితెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.